8 సూత్రాల పథకాన్ని ఎప్పుడు ప్రకటించారు?

19. కింది వాక్యాలను పరిశీలించండి.
1. ప్రత్యేక తెలంగాణను కోరిన తొలి రాజకీయ పార్టీగా 'స్వతంత్ర పార్టీ' చరిత్రలో నిలిచింది
2. గొతు లచ్చన్న ఆంధ్రప్రాంతానికి చెందినవాడు
3. గొతు లచ్చన్న అధ్యక్షతన సమావేశమైన స్వతంత్ర పార్టీ కార్యవర్గం 'ప్రత్యేక తెలంగాణ'ను ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
సి) 2, 3 సరైనవి డి) పైవన్నీ

జవాబు : డి

వివరణ :
- ప్రత్యేక తెలంగాణను కోరిన తొలి రాజకీయ పార్టీ 'స్వతంత్ర పార్టీ'
- గొతు లచ్చన్న అధ్యక్షతన సమావేశమైన స్వతంత్ర పార్టీ కార్యవర్గం 'ప్రత్యేక తెలంగాణ'ను ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది
- గొతు లచ్చన్న ఆంధ్ర ప్రాంతానికి చెందినవాడు

20. 1971 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన తెలంగాణ ప్రజాసమితి (టీపీఎస్) అభ్యర్థులను వారి నియోజకవర్గాలతో జతపరచండి.
1. మహబూబ్ నగర్ ఎ. ఎం. భీష్మదేవ్
2. నాగర్ కర్నూల్ బి. జే రామేశ్వరరావు
3. సికింద్రాబాద్ సి. ఎం.ఎం. హషీం
4. పెద్దపల్లి డి. వీ తులసీరాం
5. నల్లగొండ ఇ. కే రామకృష్ణారెడ్డి
6. కరీంనగర్ ఎఫ్. ఎం సత్యనారాయణ రావు

ఎ) 1-బి, 2-ఎ, 3-డి, 4-ఎఫ్, 5-సి, 6-ఇ
బి) 1-ఎ, 2-ఇ, 3-సి, 4-డి, 5-బి, 6-ఎఫ్
సి) 1-సి, 2-బి, 3-ఎ, 4-ఇ, 5-ఎఫ్, 6-డి
డి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఎఫ్, 6-ఇ

జవాబు : డి

వివరణ :
1. మహబూబ్ నగర్ – జే రామేశ్వరరావు
2. నాగర్ కర్నూల్ – ఎం. భీష్మదేవ్
3. సికింద్రాబాద్ – ఎం.ఎం. హషీం
4. పెద్దపల్లి – వీ తులసీరాం
5. నల్లగొండ – కే రామకృష్ణారెడ్డి
6. కరీంనగర్ – ఎం సత్యనారాయణరావు
7. వరంగల్ – ఎన్ బీ గిరి
8. మెదక్ – మల్లికార్జున్
9. హైదరాబాద్ – జీ ఎస్ మేల్కోటే
10. సిద్దిపేట – జీ వెంటకస్వామి

21. కింది వాక్యాలను పరిశీలించండి.
1. 1969, మార్చి 9, 10న రెడ్డి హాస్టల్ సదస్సు సదాలక్ష్మి అధ్యక్షతన జరిగింది
2. 1969, మార్చి 17న ఉపాధ్యాయులు, ఉద్యోగులు 'తెలంగాణ పోరాట దినం'ను పాటించారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) 1, 2, 3

జవాబు : బి

వివరణ :
- 1969, మార్చి 8, 9న రెడ్డి హాస్టల్ సదస్సు సదాలక్ష్మి అధ్యక్షతన జరిగింది
- 1969, మార్చి 17న ఉపాధ్యాయులు, ఉద్యోగులు 'తెలంగాణ పోరాట దినం'ను పాటించారు (ఏప్రిల్ 15న కూడా పాటిస్తారు)

22. కింది వాక్యాలను పరిశీలించండి.
1. 1969, మార్చి 28న కొండా లక్ష్మణ్ బాపూజీ పదవికి రాజీనామా
2. 1969, మార్చి 29న సుప్రీంకోర్టు జీవో 36ను కొట్టేసింది
3. 1969, మార్చి 30న కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ సమితిని ఏర్పాటు చేశారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 4 సరైనవి డి) 1, 2, 3, 4 సరైనవి

జవాబు : ఎ

వివరణ :
- 1969, మార్చి 28న కొండా లక్ష్మణ్ బాపూజీ పదవికి రాజీనామా
- 1969, మార్చి 29న సుప్రీంకోర్టు జీవో 36ను కొట్టివేసింది
- 1969, మార్చి 30న కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ సమితిని ఏర్పాటు చేశారు

23. కింది వాక్యాల్లో సరికానిది గుర్తించండి.
1. 1969, ఏప్రిల్ 8న సికింద్రాబాద్‌లో పోలీస్ కాల్పులు జరిగాయి
2. 1969, ఏప్రిల్ 10న 8 సూత్రాల పథకాన్ని ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించారు
3. 1969, ఏప్రిల్ 20న వాంఛూ అధ్యక్షతన నిపుణుల సంఘం ఏర్పాటు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3 సరైనవి

జవాబు :డి

వివరణ :
- 1969, ఏప్రిల్ 5న సికింద్రాబాద్‌లో పోలీస్ కాల్పులు జరిగాయి. ప్రకాశ్ అనే యువకుడిని అకారణంగా కాల్చి చంపారు
- 1969, ఏప్రిల్ 11న 8 సూత్రాల పథకాన్ని ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించారు
- 1969, ఏప్రిల్ 19న వాంఛూ అధ్యక్షతన నిపుణుల సంఘం ఏర్పాటు

24. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.
1. 1969, ఏప్రిల్ 22న జస్టిస్ వశిష్ట భార్గవ కమిటీని ఏర్పాటు చేశారు
2. 1969, మే 1న తెలంగాణ డిమాండ్స్ డే నిర్వహించారు
3. 1969, మే 21న తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షుడిగా మర్రి చెన్నారెడ్డి ఎన్నిక

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3 సరైనవి

జవాబు : డి

వివరణ :
- 1969, ఏప్రిల్ 22న జస్టిస్ వశిష్ట భార్గవ కమిటీని ఏర్పాటు చేశారు
- 1969, మే 1న మే డే / తెలంగాణ డిమాండ్స్ డే నిర్వహించారు
- 1969, మే 21న తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షుడిగా మర్రి చెన్నారెడ్డి ఎన్నిక

25. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.
1. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ 1969, జూన్ 1న ఏర్పడింది. దీనికి కొండా లక్ష్మణ్ బాపూజీని అధ్యక్షుడిగా నియమించాడు
2. 1969, జూన్ 2 నుంచి 5 వరకు జరిగిన పోలీస్ కాల్పుల్లో 30 మంది మరణించారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

జవాబు : సి

వివరణ :
- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ 1969, జూన్ 1న ఏర్పడింది. దీనికి కొండా లక్ష్మణ్ బాపూజీని అధ్యక్షుడిగా నియమించారు
- 1969, జూన్ 2 నుంచి 5 వరకు జరిగిన పోలీస్ కాల్పుల్లో 30 మంది మరణించారు

26. కింది వాక్యాలను పరిశీలించండి.
1. 1969, జూలై 10న తెలంగాణ పరిరక్షణల దినం పాటించాలని కాళోజీ నారాయణరావు పిలుపునిచ్చాడు
2. 1969, జూలై 12న తెలంగాణ ఫ్లాగ్ డే నిర్వహించారు
3. 1969, జూన్ 27న కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాడు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 3 సరైనది డి) పైవన్నీ

జవాబు : డి

వివరణ :
- 1969, జూన్ 27న కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాడు. కానీ అధిష్టానం రాజీనామాను తిరస్కరించింది
- 1969, జూలై 10న తెలంగాణ పరిరక్షణల దినం పాటించాలని కాళోజీ నారాయణరావు పిలుపునిచ్చాడు
- 1969, జూలై 12న తెలంగాణ ఫ్లాగ్ డే నిర్వహించారు

27. కింది వాక్యాలను పరిశీలించండి.
1. సదాశివపేట పోలీస్ కాల్పులకు నిరసనగా 1969, మార్చి 4న తెలంగాణ బంద్‌కు మల్లికార్జున్ పిలుపునిచ్చారు
2. 1969, మార్చి 4న తెలంగాణ కోసం జరిగిన తొలి బంద్ ఇదే

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

జవాబు : డి

వివరణ :
- తెలంగాణలో తొలిబంద్ సదాశివపేట పోలీస్ కాల్పులకు నిరసనగా 1969, మార్చి 3న తెలంగాణ బంద్‌కు మల్లికార్జున్ పిలుపునిచ్చారు.
- తెలంగాణ కోసం జరిగిన తొలి బంద్ ఇదే.
- మల్లికార్జున్ సారథ్యంలో విద్యార్థులు అన్ని జిల్లాల్లో తిరిగి మరికొంత మంది విద్యార్థులను సమీకరించారు. తెలంగాణ బంద్ విజయవంతమైంది. అప్పుడు తెలంగాణ సభలో కదలిక వచ్చింది.
- మార్చి 15లోగా తెలంగాణ రక్షణలను అమలు చేయకపోతే అసెంబ్లీలో సహాయ నిరాకరణ చేయగలమని 52 మంది తెలంగాణ శాసనసభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
- మార్చి 7న సుప్రీం కోర్టు ముల్కీ నిబంధనల అమలుపై ఇంతకుముందు తనిచ్చిన స్టే ఉత్తర్వులను ధ్రువీకరిస్తూ ఆ స్టేను ఎత్తివేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ రిట్‌ను తిరస్కరించింది.
- తదుపరి విచారణను 17కు వాయిదా వేస్తూ సూపర్ న్యూమరీ పోస్టులను సృష్టించడాన్ని కూడా నిలిపివేసింది.

28. కింది వాటిలో సరైనది గుర్తించండి.
నిశ్చితం (ఎ) : ఖమ్మం జిల్లా పాల్వంచ పవర్ థర్మల్ స్టేషన్‌లో 1969, జనవరి 5న మొదటి నిరసన మొదలైంది
కారణం (ఆర్) : తెలంగాణ వారికి పదోన్నతులు రాకుండా ఉండటానికి, ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడానికి ప్రభుత్వం ఆర్టీసీ, విద్యుచ్ఛక్తి శాఖలను స్వయం ప్రతిపత్తి సంస్థలుగా మార్చి ఆంధ్ర ప్రాంతం వారికి ముల్కీ రూల్స్ వర్తించకుండా చేసింది
ఎ) (ఎ)(ఆర్) సత్యం, (ఎ)కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ)(ఆర్) సత్యం, (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, (ఆర్) సరైన వివరణ కాదు
డి) (ఎ) అసత్యం, (ఆర్) సరైన వివరణ

జవాబు : ఎ

వివరణ :
- తెలంగాణ వారికి పదోన్నతులు రాకుండా ఉండటానికి, ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడానికి ప్రభుత్వం ఆర్టీసీ, విద్యుచ్ఛక్తి శాఖలను స్వయం ప్రతిపత్తి సంస్థలుగా మార్చి ఆంధ్రప్రాంతం వారికి ముల్కీ రూల్స్ వర్తించకుండా చేసింది.
- ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లా పాల్వంచ పవర్ థర్మల్ స్టేషన్‌లో 1969, జనవరి 5న మొదటి నిరసన మొదలైంది.
- 1969లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం చారిత్రకమైనది.
- ప్రపంచ చరిత్రలో అరుదైన గొప్ప ఉద్యమంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని చెప్పవచ్చు. తెలంగాణ పోరాట మూలాలు ఈ విధంగా ఉన్నాయి.

గ్రూప్-డి ప్రత్యేకం
తెలంగాణ ఉద్యమ చరిత్ర

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

సీఎస్ఐఆర్‌లో సైంటిస్టులు..
కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్)లో సైంటిస్ట్ పోస్టుల భర్తీకి రిక్రూట్‌మెంట్ అండ్ అసెస్‌మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది.
- **మొత్తం ఖాళీలు:** 11
- **పోస్టులు:** సైంటిస్ట్
- **అర్హతలు:** బీఈ/బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 22
- **వెబ్‌సైట్:** https://rab.csir.res.in

మిలిటరీ అకాడమీలో...
డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 11
- **పోస్టులు:** అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 21
- **మెయిల్ :** www.imaacc.2019@gmail.com

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో...
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 20
- **పోస్టులు:** జనరల్ మేనేజర్, డీజీఎం, ఏజీఎం, చీఫ్ మేనేజర్, సీనియర్ మేనేజర్
- **విభాగాలు:** ఐబీయూ, క్రెడిట్, లీగల్, ఫారెక్స్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 15
- **వెబ్‌సైట్:** https://bankofmaharashtra.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్
పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్-డి : హైకోర్టు పరీక్షల ప్రత్యేకం, ఇంటర్ మ్యాథ్స్ మోడల్ పేపర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఇంటర్ సివిక్స్ మోడల్ పేపర్స్

ఇంటర్ ఫస్ట్ ఇయర్
మొత్తం మార్కులు: 100
సమయం 3 గంటలు

సెక్షన్-ఎ

I. Answer ANY THREE of the following questions in not exceeding 40 lines each.

I. కింది ప్రశ్నల్లో ఏ మూడింటికైనా 40 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి. (3X10=30)

1. Define political science and explain its scope
   - రాజనీతి శాస్త్రాన్ని నిర్వచించి, దాని పరిధిని వివరించండి.
2. Define State and discuss its essential features
   - రాజ్యాన్ని నిర్వచించి, దానికి గల మౌలిక లక్షణాలను చర్చించండి.
3. Write an essay on basic ideas of Gandhism
   - 'గాంధీయిజం' ప్రాథమిక ఆలోచనలపై ఒక వ్యాసం రాయండి.
4. Define Democracy and explain its features
   - ప్రజాస్వామ్యాన్ని నిర్వచించి దాని లక్షణాలను వివరించండి.
5. What is Executive, what are its functions

కార్యనిర్వహణ శాఖ అంటే ఏమిటి? కార్యనిర్వహణ శాఖ విధులు తెలపండి.

సెక్షన్-బి

II. Answer ANY EIGHT of the following questions in not exceeding 20 lines each

II. కింది ప్రశ్నల్లో ఏ ఎనిమిదింటికైనా 20 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి. (8X5=40)

6. Write a brief not on evolution of political science
   - రాజనీతి శాస్త్ర పరిణామ క్రమాన్ని వివరించండి.
7. Explain the difference between state and Government
   - రాజ్యానికి ప్రభుత్వానికి మధ్య గల వ్యత్యాసాన్ని వివరించండి.
8. Describe the merits of Nationalism
   - జాతీయ వాదం ప్రయోజనాలను తెలపండి.
9. Write about any three sources of law
   - శాసనానికి సంబంధించి ఏవైనా మూడు ఆధారాలను తెలపండి.
10. Explain any three kinds of equality
    - ఏవైనా మూడు రకాల సమానత్వాన్ని వివరించండి.
11. what are the features of Rights
    - హక్కుల లక్షణాలు ఏవి?
12. How a citizen looses citizenship
    - పౌరసత్వాన్ని ఎలా కోల్పోతారు?
13. What are the features of secular state
    - లౌకిక రాజ్యం ముఖ్య లక్షణాలు ఏమిటి?
14. Distinguish between Written and Unwritten constitution
    - లిఖిత, అలిఖిత రాజ్యాంగాల మధ్య తేడాను తెలపండి.
15. Discuss Judicial review
    - న్యాయ సమీక్షాధికారాన్ని చర్చించండి.
16. Explain the main features of Presidential form of Government
    - అధ్యక్ష తరహా ప్రభుత్వ ముఖ్య లక్షణాలను వివరించండి.
17. Distingish between Unitary and Federal form of Government
    - ఏకకేంద్ర ప్రభుత్వం, సమాఖ్య ప్రభుత్వాల

సెక్షన్-సి

III. Answer ANY FIFTEEN of the follo wing questions in not exceeding 5 lines each.

కింది ప్రశ్నల్లో ఏవైనా పదిహేనింటికి ఐదు పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి. (15X2=30)

18. Behaviouralism
    - ప్రవర్తనా వాదం
19. What is Society
    - సమాజం అంటే ఏమిటి?
20. Define Nation
    - జాతి నిర్వచనం?
21. What is meant by Nationality
    - జాతీయత అంటే ఏమిటి?
22. What is civil liberty
    - పౌర స్వేచ్ఛ అంటే ఏమిటి?

23. what is power?
    - శక్తి అంటే ఏమిటి?
24. Satyagraha
    - సత్యాగ్రహం
25. Non-violence
    - అహింసా సిద్ధాంతం
26. Classify Rights
    - హక్కుల వర్గీకరణ
27. Moral Duties
    - నైతిక విధులు
28. what is dual citizenship
    - ద్వంద్వ పౌరసత్వం అంటే ఏమిటి?
29. what is recall ?
    - పునఃరాయనం అంటే ఏమిటి?
30. Define Democracy
    - ప్రజాస్వామ్యాన్ని నిర్వచించండి.
31. what is Theocratic State
    - మతరాజ్యం అంటే ఏమిటి?
32. What do you mean by Constitution
    - రాజ్యాంగం అంటే ఏమిటి?
33. what is Preamble
    - రాజ్యాంగ ప్రవేశిక అంటే ఏమిటి?
34. Senate
    - సెనేట్
35. How many organs of Government are there? What are they?
    - ప్రభుత్వాంగాలు ఎన్ని? అవి ఏవి?
36. Collective responsibility
    - సమష్టి బాధ్యత
37. Aristotle's classification of governments
    - అరిస్టాటిల్ ప్రభుత్వాల వర్గీకరణ

సెకండ్ ఇయర్
మొత్తం మార్కులు: 100
సమయం 3 గంటలు

సెక్షన్-ఎ

I. Answer ANY THREE of the following questions in not exceeding 40 lines each.

కింది ప్రశ్నల్లోని ఏవేని మూడింటికి 40 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి. (3X10=30)

1. Explain the salient features of Indian constitution
   - భారత రాజ్యాంగ ప్రధాన లక్షణాలను వివరించండి.
2. What are the differences between fundamental rights and directive principles
   - ప్రాథమిక హక్కులకు, ఆదేశ సూత్రాలకు మధ్య తేడాలను తెలపండి.
3. Describe the power of Prime Minister o f India
   - భారత ప్రధానమంత్రి అధికారాలను వర్ణించండి.
4. Describe the composition, powers and functions of Election Commission of India
   - భారత ఎన్నికల సంఘం నిర్మాణం, అధికారాలు, విధులపై ఒక వ్యాసం రాయండి.
5. Describe the role of JACs in Telangana movement
   - తెలంగాణ ఉద్యమంలో సంయుక్త కార్యాచరణ కమిటీ (జాక్) పాత్ర వివరించండి.

సెక్షన్ - బి

II. Answer ANY EIGHT of the following questions in not exceeding 20 lines each.

కింది ప్రశ్నల్లో ఏవేని ఎనిమిదింటికి 20 పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి. (8X5=40)

6. Explain any four couses for the Indian National Movement.
   - భారత జాతీయోద్యమ ఆవిర్భావానికి ఏవేని నాలుగు కారణాలను తెలపండి.
7. Write about election of Vice President and his functions.
   - ఉపరాష్ట్రపతి ఎన్నిక, అధికారాలు-విధులను గురించి రాయండి.
8. Write about powers and functions of the State Governor.
   - రాష్ట్ర గవర్నర్ అధికారాలు, విధుల గురించి రాయండి.
9. Mention the financial relations between union and states.
   - కేంద్ర, రాష్ట్రాల మధ్య ఉన్న ఆర్థిక సంబంధాలను తెలపండి.
10. Exanine the recommendations of the Sarkaria Commission.
    - సర్కారియా కమిషన్ చేసిన సిఫారసులను వివరించండి.
11. Mention the main provisions of the 74 Constitution Amendment Act 1992.
    - 74వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ప్రధాన లక్షణాలను వివరించండి.
12. Narrate about Indian National Congress (INC)
    - భారత జాతీయ కాంగ్రెస్ గురించి వర్ణించండి.
13. Elucidate various types of Terrorism in India context.
    - భారతదేశ నేపథ్యంలో వివిధ ఉగ్రవాద రూపాలను తెలియజేయండి.
14. Explain the provisions of Gentlemens Agreement
    - పెద్ద మనుషుల ఒప్పందంలోని నిబంధనలు తెలపండి.
15. Explain the provisions of AP Reorganisation Act 2014
    - ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని అంశాలను తెలపండి.
16. Explain the powers and functions of Lokpal
    - లోక్‌పాల్ అధికారాలు-విధులు పేర్కొనండి.
17. Describe the powers and functions of U.N. General Assembly
    - ఐక్యరాజ్య సమితి సాధారణ సభ అధికారాలు-విధులను వివరించండి.

సెక్షన్-సి

III. Answer ANY FIFTEEN of the follo wing questions in not exceeding 5 lines each.

కింది ప్రశ్నల్లో ఏవేని 15 ప్రశ్నలకు ఐదు పంక్తులకు మించకుండా సమాధానాలు రాయండి. (15X2=30)

18. Drafting Committee
    - రాజ్యాంగ ముసాయిదా కమిటీ
19. Simon Commission
    - సైమన్ కమిషన్
20. Any four fundamental duties
    - ఏవైనా నాలుగు ప్రాథమిక విధులు
21. Composition of Electoral college
    - ఎన్నికల గణం అంటే ఏమిటి
22. Composition of Loksabha
    - లోకసభ నిర్మాణం
23. Appointment of the Chief Minister
    - ముఖ్యమంత్రి నియామకం
24. NITI Aayog
    - నీతి ఆయోగ్
25. Grama sabha
    - గ్రామ సభ
26. Mayor
    - మేయర్
27. National Voters day
    - జాతీయ ఓటర్ల దినం
28. What is Psephology
    - సిఫాలజీ అంటే ఏమిటి
29. Whistle blowers
    - ప్రజావేగులు
30. Characteristics of Terrorism
    - ఉగ్రవాదం లక్షణాలు
31. Mulki Rules
    - ముల్కీ నిబంధనలు
32. Million march
    - మిలియన్ మార్చ్
33. Sakala janula samme
    - సకల జనుల సమ్మె
34. What is Accountability
    - జవాబుదారితనం అంటే ఏమిటి
35. Lokayukta
    - లోకాయుక్త
36. List the main organs of UNO
    - ఐక్యరాజ్య సమితి ప్రధాన అంగాలేవి
37. What is panchasheel?
    - పంచశీల సూత్రాలను వివరించండి.

పానుగంటి కేశవ రెడ్డి
రచయిత
వైష్ణవి పబ్లికేషన్స్
గోదావరిఖని
9949562008